ఘనంగా విఠలేశ్వర ఆలయ వార్షికోత్సవం

ఆలయంలో పూజలు చేస్తున్న అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా కుటుంబ సభ్యులు

మాక్లూర్, జూన్ 11: మండల కేంద్రంలోని పాండురంగ విఠలేశ్వర ఆలయ ప్రథమ వార్షికోత్సవాలను అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. బిగాల నిర్మించిన ఆలయం నిర్మించి యేడాది పూర్తయింది. బిగాల గణేశ్ గుప్తా దంపతులు, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కన్వీనర్ మహేశ్ బిగాల యజ్ఞం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బిగాల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు జిల్లా క్రీడాకారులు

ఖలీల్‌వాడి, జూన్ 11: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు రగ్బీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రెంజర్ల నరేశ్, పల్లికాడ అబ్బాయ్య మంగళవారం తెలిపారు. హైదరాబాద్‌లోని జింఖానా మైదానంలో బుధవారం రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నారని పేర్కొన్నారు.
ఈ పోటీ ల్లో పాల్గొనడాకి జిల్లా క్రీడాకారులు మంగళవారం తరలివెళ్లారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రాజ్‌గణేశ్, క్రీడాకారులు ఉన్నారు.

‘ఉచిత బస్’ పథకాన్ని కొనసాగించాలి

శక్కర్‌నగర్/ఆర్మూర్‌టౌన్, జూన్ 11 : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కొనసాగించాలని, అవసరమైతే బస్సుల సంఖ్యను పెంచాలని ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బోధన్ పట్టణంలోని ఆర్టీసీ బస్‌డిపో ఎదుట పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు సం ఘం అధ్యక్షురాలు బి.నాగమణి మాట్లాడుతూ మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం రద్దు చేసే యోచనను విరమించుకోవాలని, రద్దు చేస్తే ఆందోళనలు చేస్తామని అన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తర్వాత బస్సుల సంఖ్యను తగ్గించారని ఆమె ఆరోపించారు. మహిళల కారణంగానే తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ పురుషులు ఆరోపిస్తున్నారని, దీంతో మహిళల మనోభావాలు దెబ్బతింటాయని ఆమె అన్నారు. అనంతరం ఆర్టీసీ అధికారికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు బీపాషా బేగం, గంగామణి, లక్ష్మి, సాయవ్వ, రేహానా బేగం, కళావతి, హైమది, నాగమణి, సమీనా బేగం తదితరులు పాల్గొన్నారు. బస్సుల సంఖ్య పెంచి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతూ ఆర్మూర్ బస్సు డిపో ఎదుట ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి డిమాండ్ చేశారు. ఆ సంఘం మహిళలతో కలిసి మంగళవారం ధర్నా నిర్వహించారు. నాయకులు అనిస్, సత్తెవ్వ, రమ, నర్సవ్వ, పుష్పలత పాల్గొన్నారు.

తోటకు నీరు పెట్టేందుకు వెళ్లి ఒకరి మృతి

భిక్కనూరు, జూన్ 11 : చెరుకు తోటకు నీరు పెట్టేందుకు వెళ్లి రైతుకూలీ మృతి చెందిన ఘటన భిక్కనూరు మండలంలో మంగళవానం చోటు చేసుకుంది. ఎస్సై సాయికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన ఇటిక్యాల శ్రీనివాస్ రెడ్డి వద్ద అదే గ్రామానికి చెందిన గంగయ్య(65) కూలీ పనిచేస్తున్నాడు. తోటకు నీరు పెట్టేందుకు వెళ్లి ప్ర మాదవశాత్తు కాలుజారి నీటిలో పడి మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మరొకరు..

బాన్సువాడ, జూన్ 11 : నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామానికి చెందిన మావుల బలరాం(33) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు నస్రుల్లాబాద్ ఎస్సై లావణ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. దుర్కి గ్రామానికి చెందిన మావుల బలరాం గత నెల 29న కుటుంబ సభ్యులతో గొడవ పడి ఇంటి నుంచి బయటికి వెళ్లిపోయాడన్నారు. దుర్కి శివారులో గుర్తు తెలియని శవం లభ్యం కావడంతో ఘటనా స్థలాన్ని రూరల్ సీఐ సత్యనారాయణ గౌడ్, ఎస్సైతో కలిసి పరిశీలించారు. దుర్కి గ్రామానికి చెందిన బలురాంగా గుర్తించినట్లు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో నేటి నుంచి బడిగంట మోగనున్నది. వేసవి సెలవులను ఎంజాయ్ చేసిన విద్యార్థులు బడిబాట పట్టనున్నారు. పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో కొన్ని ప్రభుత్వ బడుల్లో ఇప్పటి వరకు మౌలిక సదుపాయాల కల్పన పూర్తిస్థాయిలో కల్పించకపోవడం గమనార్హం. ఎంతో ఉత్సాహంతో బడులకు వెళ్లనున్న విద్యార్థులకు సమస్యల తోరణాలు స్వాగతం పలుకనున్నాయి.

అర్సపల్లి పాఠశాలలో అసంపూర్తిగా మరుగుదొడ్ల నిర్మాణం

పాములబస్తీ పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులు

లొంకతండాలో ‘ఎక్సైజ్’ దాడులు

బెల్లంపానకాన్ని పారబోస్తున్న అధికారులు

వినాయక్‌నగర్, జూన్ 11: కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లొంకతండాలో మంగళవారం నిజామాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ స్వప్న ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పక్కా సమాచారం మేరకు ఓ ఇంట్లో దాడి చేయగా.. మూడు లీటర్ల నాటుసారా (ఐడీ లిక్కర్)తో పాటు 500 లీటర్ల బెల్లం పానకం లభ్యమవగా ధ్వంసం చేశారు. అనంతరం ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ఎల్లారెడ్డి ఎక్సైజ్ కార్యాలయంలో అప్పగించినట్లు అధికారులు తెలిపారు.

న్యాయం కోసం ఆత్మహత్యాయత్నం

దవాఖానలో చికిత్స పొందుతున్న నర్సమ్మ

వినాయక నగర్, జూన్ 11: తన స్థలాన్ని కబ్జా చేశారని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్న మనస్తాపంతో ఓ మహిళ నిజామాబాద్ సీపీ కార్యాలయం ఎదుట మంగళవారం ఆత్మహత్యాయత్నం చేసింది. బాధితురాలి కూతురు తెలిపిన వివరాల ప్రకారం.. మాక్లూర్ మండలం దాస్‌నగర్‌కు చెందిన నర్సమ్మకు గ్రామంలో గల 20 గజాల భూమిని కొందరు కబ్జా చేశారు. దీనిపై మార్చి 30వ తేదీన నిజామాబాద్ మున్సిపల్ ఆఫీస్‌లో బాధితురాలు ఫిర్యాదు చేశారు. మూడు నెలలు దాటినా అధికారులు పట్టించుకోలేదు. దీంతో మే 30న పోలీసు కమిషనర్ కార్యాలయంలోనూ ఫిర్యాదు చేశారు. పది రోజులు గడిచినా స్పందన లేదు. ఈ క్రమంలో తనకు న్యాయం జరగడం లేదని మనస్తాపానికి గురైన నర్సమ్మ మంగళవారం తన కూతురు గంగలక్ష్మి, ఆమె పిల్లలతో కలిసి నర్సమ్మ మంగళవారం సీపీ ఆఫీసుకు చేరుకున్నారు. కార్యాలయానికి రాక ముసుపే ఆమె పురుగుల మందు సేవించడంతో ఆఫీసు ప్రాంగణంలోకి రాగానే కింద పడిపోయారు. ఇది గమనించిన సిబ్బంది ఆమెను హుటాహుటిన దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తన తల్లికి న్యాయం జరగడం లేదన్న బాధతోనే పురుగుల మందు తాగిందని నర్సమ్మ కూతురు గంగలక్ష్మి తెలిపారు. భూమిని కబ్జా చేసిన వారు.. ఒంటరిగా ఉంటున్న తన తల్లిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారినుంచి రక్షణ కల్పించడంతో పాటు తమ భూమి తమకు ఇప్పించాలని కోరారు.



సంక్షిప్త వార్తలు

• హెబ్బే జలపాతంలో పడి హైదరాబాదీ దుర్మరణం

చిక్కమగళూరు (కర్ణాటక), జూన్ 11: కర్ణాటకలోని హెబ్బే జలపాతానికి విహారయాత్రకు వెళ్లిన హైదరాబాద్ యువకుడు ప్రమాదవశాత్తు అందులో పడి మరణించాడు. హైదరాబాద్‌కు చెందిన శ్రవణ్ (25) స్నేహితుడితో కలిసి కర్ణాటకకు విహారయాత్రకు వెళ్లాడు. సోమవారం బైక్‌ను రెంట్‌కు తీసుకొని కెమ్మనగుండి సమీపంలోని హెబ్బే జలపాతం వద్దకు వెళ్లారు. కొన్ని రోజులుగా వానలు పడుతుండంతో జలపాతం వద్ద ప్రవాహం ఉధృతంగా ఉన్నది. ఇద్దరికీ ఈత రానప్పటికీ సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నిస్తూ కాలుజారి నీటిలో పడిపోయారు. నీటిలో మునిగేంత లోతు లేనప్పటికీ కాలుజారినప్పుడు శ్రవణ్ తల బండరాయికి తగిలింది. తీవ్రంగా గాయపడిన శ్రవణ్‌ను సమీప ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు.

• యెమెన్‌లో బోటు మునక.. 49 మంది మృతి

కైరో, జూన్ 11: యెమెన్ సముద్రతీరంలో వలస కార్మికుల (శరణార్థులు)బోటు ప్రమాదవశాత్తు మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 49 మంది చనిపోగా, మరో 140 మంది గల్లంతైనట్టు ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ వలసల సంస్థ మంగళవారం వెల్లడించింది. సోమాలియాలోని ఉత్తర తీరం నుంచి 260 మంది సోమాలిస్, ఇథియోపియన్లను తీసుకొని గల్ఫ్ ఆఫ్ ఎడెన్ మీదుగా బోటు బయలుదేరింది. 320 కిలోమీటర్ల సముద్ర ప్రయాణమార్గంలో బోటు యెమెన్ దక్షిణతీరంలో సోమవారం మునిగిపోయిందని ఆ సంస్థ తెలిపింది. ఇప్పటివరకు 71 మందిని రక్షించినట్టు పేర్కొన్నది.

• విమాన ప్రమాదంలో మలావీ ఉపాధ్యక్షుడి మృతి

బ్లాంటైర్ (మలావీ), జూన్ 11: ఆఫ్రికా దేశం మలావీలో విమానం అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. ఆ విమానం పర్వత ప్రాంతంలో కుప్పకూలటంతో అందులో ప్రయాణిస్తున్న మలావీ ఉపాధ్యక్షుడు సహా 10 మంది దుర్మరణం చెందారు. విమాన ప్రమాదంలో ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా మృతిచెందారని దేశ అధ్యక్షుడు లజారస్ చక్వేరా మంగళవారం ప్రకటించారు. విమానం గల్లంతైన ప్రదేశాన్ని గుర్తించామని, శకలాల్లో ఎవరూ ప్రాణాలతో లేరని ఆయన వెల్లడించారు.

• టిబెట్‌లో 30 ప్రాంతాలకు భారత్ కొత్త పేర్లు

న్యూఢిల్లీ, జూన్ 11: టిబెట్‌లో 30 ప్రాంతాలకు భారత ప్రభుత్వం కొత్త పేర్లను ఖరారు చేసింది. టిబెట్‌లోని 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, 4 నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, ఓ భూభాగానికి.. పేర్ల మార్పును ఎన్డీయే సర్కార్ మంగళవారం ఆమోదించింది. చారిత్రక పరిశోధన, భారత్‌లో కలిసిపోయిన టిబెట్ అనుబంధ ప్రాంతం ఆధారంగా ఈ పేర్లను మార్చుతున్నట్టు భారత్ తాజాగా పేర్కొన్నది. దీనిని పరిగణనలోకి తీసుకొని భారత సైన్యం త్వరలో సరిహద్దు మ్యాప్‌లను విడుదల చేయనున్నది. అరుణాచల్‌పై చైనా మ్యాప్‌లు విడుదల చేయటానికి దీటుగా భారత్ ఈ చర్యను చేపట్టినట్టు తెలుస్తున్నది.

• పెరిగిన షెన్‌జెన్ వీసా ఫీజు

న్యూఢిల్లీ, జూన్ 11: పెరిగిన షెన్‌జెన్ వీసా ఫీజు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ వీసా ద్వారా యూరోపియన్ యూనియన్(ఈయూ)లోని 29పైగా దేశాలకు వీసా లేకుండా ప్రయాణించవచ్చు. తాజా పెంపు ప్రకారం పెద్దలు రూ.7,267-8,175; పిల్లలు రూ.3,633-4,087 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. యూకే, యూఎస్, ఆస్ట్రేలియా దేశాలు వసూలు చేసే వీసా ఫీజులతో పోలిస్తే తాము పెంచిన వీసా ఫీజులు తక్కువేనని ఈయూ తెలిపింది. షెన్‌జెన్ వీసా ద్వారా ఆరు నెలలలోపు ఒకసారి 90 రోజులపాటు ఈయూ దేశాల్లో బస చేయవచ్చు. ఈ వీసా కేవలం పర్యాటకులకు, కుటుంబ సందర్శనలకు మాత్రమే వర్తిస్తుంది. ఈయూలో ఉద్యోగాలు చేసేవారికి వర్తించదు. ఐర్లాండ్, సైప్రస్ మినహాయించి మిగతా అన్ని ఈయూ సభ్య దేశాల్లో షెన్‌జెన్ వీసా చెల్లుబాటు అవుతుంది. ఈయూలో లేని నార్వే, స్విట్జర్లాండ్, ఐస్‌ల్యాండ్, లిచెన్‌స్టీన్ దేశాల్లో సైతం ఈ వీసాను అనుమతిస్తారు.

• అమెరికా నగరాలకు భూకంపాల ముప్పు

న్యూయార్క్, జూన్ 11: అమెరికాలోని ప్రధాన నగరాలకు భారీ భూకంపాల ముప్పు పొంచిపుందని తాజా అధ్యయనం హెచ్చరించింది. భూమిపై అత్యంత శక్తివంతమైన భూకంపాలు ఏర్పడుతున్న 'కాస్కాడియా సబ్‌డక్షన్ జోన్' (సీఎస్‌జెడ్)పై పరిశోధన జరిపిన సైంటిస్టులు ఈ విషయాన్ని వెల్లడించారు. 'సీఎస్‌జెడ్'లో వచ్చే భూకంపాలు.. తీర ప్రాంతంలో 100 అడుగుల ఎత్తులో సునామీలు ఏర్పడటానికి దారితీస్తాయి. అమెరికాలోని ఉత్తర కాలిఫోర్నియా నుంచి కెనడాలోని బ్రిటిష్ కొలంబియా వరకు విస్తరించిన భాగోళిక ప్రాంతాన్ని సైంటిస్టులు 'కాస్కాడియా సబ్‌డక్షన్' (సీఎస్‌జెడ్)గా పేర్కొన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భూకంపాలు, సునామీలు సంభవించే ప్రాంతంగా సైంటిస్టులు చెబుతున్నారు.

ఎంఆర్ఐ పరీక్ష ఇక చౌక

- 18 లక్షలకే స్కానింగ్ యంత్రం
- హాంకాంగ్ శాస్త్రవేత్తల అభివృద్ధి
- తగ్గనున్న ఎంఆర్ఐ స్కాన్ ధర

బెంగళూరు, జూన్ 11: హాంకాంగ్ యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తల బృందం చౌకైన మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్(ఎంఆర్ఐ) యంత్రాన్ని తయారుచేసింది. ఇప్పుడు వినియోగంలో ఉన్న ఎంఆర్ఐ యంత్రాలతో పోలిస్తే దాదాపు 50 రెట్లు తక్కువ ధరకే దీన్ని తయారుచేసే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ యంత్రం అందుబాటులోకి వస్తే ఎంఆర్ఐ స్కానింగ్ ధర కూడా భారీగా తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం అత్యంత ఖరీదైన వైద్య పరీక్షల్లో ఎంఆర్ఐ స్కానింగ్ ఒకటి. గుండె, మెదడు, ఎముకల సంబంధ సమస్యలను తెలుసుకోవడానికి, క్యాన్సర్లను గుర్తించడానికి వైద్యులు ఎక్కువగా పేషెంట్లకు ఎంఆర్ఐ స్కానింగ్ చేయిస్తారు. ఎంఆర్ఐ చేయించడానికి దాదాపుగా రూ.7 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు అవుతుంది. కొన్నిచోట్ల ఇంతకంటే తక్కువ ధరకు చేస్తున్నప్పటికీ ఇందుకోసం వెయిటింగ్ పీరియడ్ ఎక్కువగా ఉంటుంది. ఎంఆర్ఐ పరీక్షకు ఇంత ఎక్కువ ధర ఉండటానికి ప్రధాన కారణం ఈ పరీక్ష చేసే యంత్రం ఖరీదైనది కావడమే. మన దేశంలో 3-టీ ఎంఆర్ఐ మెషీన్ ధర దాదాపుగా రూ.9 కోట్ల నుంచి రూ.13 కోట్ల వరకు ఉంటుంది. దీనికి అవసరమైన సదుపాయాల కోసం మరింత ఖర్చు అవుతుంది. ఇంత భారీ ధర పెట్టి ఎంఆర్ఐ యంత్రం కొనుగోలు చేయడం వల్ల పరీక్షకు సైతం ఎక్కువగా ధర వసూలు చేస్తున్నారు.

ధర తక్కువ.. నిర్వహణ సులభం

ధర ఎక్కువగా ఉండటం వల్ల పేదలు అవసరమైనప్పుడు ఎంఆర్ఐ పరీక్ష చేయించుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన హాంకాంగ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని తయారుచేశారు. దీని ధర దాదాపు 22 వేల డాలర్లు ఉంటుంది. భారతీయ కరెన్సీలో ఇది రూ.18.4 లక్షలు. తక్కువ సామర్థ్యం గల 0.05 టెస్లా(టీ) అయస్కాంతాలతో ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని తయారుచేశారు. సాధారణ ఎంఆర్ఐ యంత్రాన్ని ప్రత్యేక రక్షణ కలిగిన గదిలో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఇందులోని అయస్కాంతాలను చల్లబరిచేందుకు లిక్విడ్ హీలియం వాడతారు. దీనికి విద్యుత్తు సదుపాయం కూడా వేరుగా ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కొత్త ఎంఆర్ఐ యంత్రాన్ని మాత్రం సాధారణ గదిలోనే ఏర్పాటు చేయవచ్చని, దీనికి హీలియం కూలెంట్ అవసరం లేదని, మామూలు విద్యుత్తు ఔట్‌లెట్‌తోనే వినియోగించవచ్చని శాస్త్రవేత్త డాక్టర్ ఎడ్వూ తెలిపారు. దీని ధర తక్కువ అని, నిర్వహణ సులభమని, విద్యుత్తు వినియోగం కూడా తక్కువేనని తెలిపారు. అయితే, 3టీ ఎంఆర్ఐ యంత్రంతో పోలిస్తే ఈ 0.05టీ ఎంఆర్‌టీ యంత్రంలో ఇమేజ్ నాణ్యత తక్కువగా ఉంటుందని పలువురు వైద్యులు అభిప్రాయపడుతున్నారు. దీనికి పరిష్కారంగా ఏఐని వినియోగిస్తున్నామని, ఏఐ ద్వారా ఇమేజ్ నాణ్యతను పెంచొచ్చని ఎడ్వూ చెప్తున్నారు.

కన్నడ నటుడు దర్శన్ అరెస్ట్

- హత్య కేసులో అదుపులోకి
- నటి పవిత్ర గౌడ కూడా అరెస్ట్
- పవిత్రపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని హత్య చేసినట్టు ఆరోపణలు

బెంగళూరు, జూన్ 11: ప్రముఖ కన్నడ నటుడు దర్శన్ తూగుదీప ఓ హత్య కేసులో అరెస్ట్ అయ్యారు. తన సహచర నటి పవిత్ర గౌడపై అనుచిత వ్యాఖ్యలు చేశాడన్న కోపంతో రేణుకాస్వామి అనే వ్యక్తిని హత్య చేశాడన్న ఆరోపణలపై ఛాలెంజింగ్ స్టార్‌గా పేరొందిన దర్శన్‌ను మంగళవారం పోలీసులు మైసూరులోని ఒక హోటల్‌లో అరెస్ట్ చేశారు. ఈ కేసులో నటి పవిత్రతోపాటు మరో 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని బెంగళూరు మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా ఆరు రోజుల పోలీస్ కస్టడీ విధించారు. ఒక ఫార్మా కంపెనీలో పనిచేస్తున్న రేణుకాస్వామి.. సామాజిక మాధ్యమంలో నటి పవిత్రా గౌడపై అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేయడంతో అతడిని హత్య చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

హత్య చేసి.. మురికి కాల్వలో పడేసి..

ఈ నెల 9న స్వామి మృతదేహం దొరికింది. కామాక్షిపాలస్య పోలీస్ స్టేషన్ పరిధిలోని పత్తనగెరె‌లోని ఒక షెడ్‌లో రేణుకాస్వామిని హత్య చేసి, మృత దేహాన్ని ఒక మురికి నీటి డ్రెయిన్‌లో పడేశారు. పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్, ఇతర సాంకేతిక ఆధారాలతో అనుమానితులు 11 మందిని అరెస్ట్ చేశారు. వారి స్టేట్‌మెంట్‌లు ఆధారంగా దర్శన్, పవిత్రలను మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ హత్యలో దర్శన్ నేరుగా పాల్గొన్నారా? లేక హత్య కుట్రలో భాగస్వామిగా ఉన్నారా? అన్నది దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కరియా, క్రాంతివీర, సంగొల్లి రాయన్న, నవగ్రహ, సారథి, మెజిస్టిక్, బుల్‌బుల్ వంటి విజయవంతమైన చిత్రాల్లో దర్శన్ నటించారు. అరెస్టు నేపథ్యంలో దర్శన్ ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

అక్రమ తుపాకీ కేసులో బైడెన్ కుమారుడు దోషి

దేశాధ్యక్షుడి కొడుక్కి శిక్ష పడటం ఇదే తొలిసారి

న్యూయార్క్, జూన్ 11: అక్రమంగా తుపాకీని కలిగి ఉన్నాడన్న ఆరోపణలకు సంబంధించిన మూడు కేసుల్లో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్‌ను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. అయితే అతనికి విధించే శిక్షను ఇంకా ప్రకటించ లేదు. సాధారణంగా దోషిగా నిర్ధారించిన 120 రోజుల్లో నిందితుడికి శిక్ష విధిస్తారు. కాగా, ఒక దేశ అధ్యక్షుడి కుమారుడికి కేసులో శిక్ష పడటం అమెరికా చరిత్రలో ఇదే ప్రథమం. మారణాయుధం కొనేటప్పుడు తన దగ్గర ఉన్న మాదకద్రవ్యం గురించి అబద్ధం చెప్పాడని హంటర్ బైడెన్‌పై మొదటి అభియోగం. ఈ కేసులో అతడు 10 ఏండ్ల పాటు శిక్షను ఎదుర్కొనే అవకాశం ఉంది. అలాగే రెండో కేసులో ఐదేండ్లు, మూడో కేసులో మరో పదేండ్లు శిక్ష పడవచ్చు. అయితే న్యాయస్థానం ఇచ్చే ఏ తీర్పునైనా అంగీకరిస్తానని, న్యాయవ్యవస్థను గౌరవిస్తానని జో బైడెన్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

SUPER HIT.. నేడే చూడండి

AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.55 AM	పెన్వేషన్ ఇన్నోమ్మియా - ఖైరతాబాద్
AAA ఎఎఎ - అమీర్‌పేట్ 10.55AM	ప్వవ్వ కాంప్లెక్స్ - కాటేదాన్
లక్ష్మీకళ - మూసాపేట్ 10.20PM	తాబ్కూరి 70 ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 2.00PM
PVR ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్	INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 5.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.50PM	INOX ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.30AM	INOX సత్వనెక్లెస్ మాల్ - కవాడిగూడ 2.00PM
PVR నెక్లస్ మాల్ - కూకట్‌పల్లి 4.25PM	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 1.40PM
PVR గలేరియా - పంజాగుట్ట 7.10PM	AMB ఎఎంఆర్ ఎ/సి- మౌలాలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 11.20AM	MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - అమీర్‌పేట్
PVR పివిఆర్ - మూసారంబాగ్ 11.10AM	MOVIETIME స్కైమాల్ ఎ/సి - సనత్‌నగర్
PVR ప్రెస్టన్ ప్లేమ్ ఎ/సి - గచ్చిబౌలి	MOVIETIME ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.10AM	ASIAN సినీ పెప్పర్ - ఉప్పల్ 1.30PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి	TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్
Cinepolis లులు మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN సినీప్లానెట్ - కొంపల్లి 10.45PM
Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శివగంగ - బల్‌సుఖ్‌నగర్
Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 2.35PM	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
Cinepolis సుధ ఎ/సి- శాలిబండ	JP జెపి - చందానగర్ 1.35PM
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.00AM	ASIAN సినీమార్ - ఆర్.సి.పురం 1.35PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.00AM	ఎం.జె.ఆర్ - నారపల్లి 10.45PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	GP జిపిఆర్ - కూకట్‌పల్లి
లక్ష్మివరసింహ - మియాపూర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్ యస్2 - వరంగల్	విష్ణురామ్ 70 ఎ/సి - కోదాడ
SVC సినిమాస్ - మంచిర్యాల	జిహెచ్ఆర్ 70 ఎ/సి - కోదాడ
ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్	ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
SVC ప్రతిమా ఎ/సి - కరీంనగర్	ఏషియన్ గీతా - నిజామాబాద్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్	మురళి ఎ/సి - రాయచూర్

GLOBAL CINEMAS LLP